


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,18 జూన్ 2025
8 పేజీలు


## పాడి పరిశ్రమ అభివృద్ధికి

# చర్యలు చేపట్టాలి



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** ఇటీవల నిర్వహించిన పశుగణన సర్వే ప్రకారం డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పశు వుల సంఖ్య బాగా తగ్గిందని పశువుల సంఖ్యను పాడి ఉత్పత్తులను గణనీయంగా పెంచేందుకు పశుసం వర్ధక శాఖ అధికారులు వివిధ పథకాలు ద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయిలో పశుసంవర్ధక శాఖ పశువైద్యుల సిబ్బందితో సమావేశం నిర్వహించి 22 మండలాలలో కొబ్బరిలో అంతర పంటగా మైదాన ప్రాంతాలలో రాయితీపై పశుగ్రాస విత్తనాలు అందించి పశుగ్రాస అభివృద్ధికి ఉపాధిఅనుసంధానంతో చేపట్టాల్సిన చర్యలు, పాల ఉత్పత్తులపై మండలాలవారీగా సమీ క్షించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 640 ఎక రాలలో పశుగ్రాస అభివృద్ధికై శాఖా పరంగా గుర్తించడం జరిగింద న్నారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా పావలా వడ్డీ పై రెండు లక్షలవరకు రుణాన్ని పాడిపశువుల కొను గోలుకు లేదా పశు పరిశ్రమ ఏర్పాటుకు ఎక్కువగా చర్యలు చేపట్టాలని అదేవిధంగా ఎస్ఎస్‌జి , స్త్రీనిధి, ప్రధాన మంత్రి ఉపాధి హామీ పథకం బీసీ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రాయితీతో కూడిన రుణాలు బ్యాంకులద్వారా అందించేందుకు పాటుపడాలన్నారు. నరేగా అనుసంధానంతో మినీగో కులాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు ఇప్పటికే జిల్లాలో 1,076 మినీ గోకులాలు 90 శాతం రాయితీతో నిర్మాణంలో ఉన్నాయని, అదనంగా ప్రతిపాదించిన వాటికి నిర్మాణాలకు కృషి చేయాలన్నారు. స్థానిక వాతావరణ పరిస్థితులు ఆక్వా రంగం

- తరువాయి 2లో..

## డెకాయిట్ ఆపరేషన్ కోసం ప్రత్యేక ఎన్ఫోర్స్‌మెంట్ వ్యవస్థ

# అవసరం వుంది




**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:**స్కానింగ్ సెంటర్స్‌లలో డేకాయట్ ఆపరేషన్‌కోసం ప్రత్యేక ఎన్ఫోర్స్‌మెంట్ వ్యవస్థఉండాల్సినఅవసరం ఉందని ,వాటి ద్వారా సూచించిన అంశాలపై సమావేశాలు నిర్వహించాలని,పరిష్కారమయ్యేవిధంగా చర్చించాల ని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. మంగళ వారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బహుళ సభ్యుల సాధికార కమిటీ మరియు జిల్లా సలహా కమిటీ సమావేశంకు జిల్లా కలెక్టరు అధ్యక్షత వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ, గర్భస్థ శిశువు నిర్ధారణ చేయడం, లింగ ఎంపిక నిషేధం అని, అటువంటి ఘటనలు విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.గర్భస్త శిశువు నిర్ధారణ పరీక్షలు చేయడం, అబార్షన్, పోస్ట్ అబార్షన్ కోసం వాడే మందులు వినియోగంపై ప్రతినెలాడ్రగ్స్ కంట్రోలర్ ద్వారా సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశించారు. అదే సమయంలో ఒక ఆడపిల్ల, ఇద్దరు ఆడపిల్లలు ఉన్న వారిలో ఎంతమందికి అబార్షన్ చేయడం జరిగిందిఅనేవివరాలు తెలుసుకోవాలన్నారు. డెకాయట్ ఆపరేషన్ కోసం ప్రత్యేక ఎన్ఫోర్స్‌మెంట్ వ్యవస్థ ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్కానింగ్ సెంటర్స్ విషయంలో కొత్తగా అనుమతులు, ప్రస్తుతం కొనసాగుతున్న వాటికి రెన్యువల్, సవరణలు విషయంలో

- తరువాయి 2లో..

## పండుగలా మంత్రి సుభాష్

# జన్మదిన వేడుకలు



- మెగా రక్తదాన, కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు
- పెద్ద ఎత్తున తరలివచ్చిన అధికారులు, కూటమి నాయకులు, ప్రజలు

**రామచంద్రపురం/ ద్రాక్షారామ,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ జన్మదిన వేడుకలు వెంకటయ్య పాలెంలోని పేపకాయల బాబ్జి కళ్యాణమండపంలో పండుగల నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి పార్టీ నాయకులు, అధికారులు, అభిమానులు, ప్రజలు, అత్యధికంగా యువత స్వచ్ఛందంగా తరలివచ్చి తమ అభిమాన నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి సుభాష్ జన్మదిన వేడుకలు చేసుకునేందుకు ఆసక్తి చూపకపోయినా.. కూటమి నాయకులు అభిమానుల కోరిక మేరకు రామచంద్రపురంలో అందుబాటులో ఉన్నారు. తనను విష్ చేసేందుకు

- తరువాయి 2లో..



## కేంద్ర మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన

# ఎస్టీ కమీషన్ చైర్మన్

**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** కేంద్ర భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మను భీమవరంలో మంత్రి స్వగృహంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ బొజ్జిరెడ్డిను అభినందించారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ వృత్తికి రాజీనామా చేసి దశాబ్ద కాలంగా భారతీయ జనతా పార్టీకి వివిధ స్థాయిల్లో సేవలందిస్తూ 2009లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి, ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న బొజ్జిరెడ్డి సేవలను గుర్తించి వారికి రాష్ట్ర షెడ్యూల్డ్ ట్రైబ్ కమిషన్ చైర్మన్‌గా సేవలందించేందుకు భారతీయ జనతా పార్టీ నామినేటెడ్ పదవి అందించిందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు అన్నిరకాలుగా ప్రోత్సాహాన్ని అందిస్తూ, వారి సమస్యలను పరిష్కరించాలని, కమిషన్ చైర్మన్‌గా అందరికీ న్యాయం చేసే విధంగా పనిచేయాలని సూచించారు.

- తరువాయి 2లో..

## రైతులకు వెన్నుదన్నుగా

# కూటమి ప్రభుత్వం

- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**రావులపాలెం, మేజర్‌న్యూస్ :** వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తే రైతులకు మేలు చేకూరుతుందని, వ్యవసాయ రంగంలో గేమ్ చేంజర్‌గా డ్రోన్ల వాడకం మారనుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం గర్ల్స్ హై స్కూల్ గ్రౌండ్ లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులైన అన్నదాతలకు పవర్ టిల్లర్లు, డ్రోన్లు ఎమ్మెల్యే అందజేశారు.మొత్తం 59 మంది లబ్ధిదారుల్లో 52 మందికి రూ.1.16 కోట్ల (1,16,19,860 రూపాయలు) విలువైన పవర్ టిల్లర్లను అందజేశారు. ఇందులో ప్రభుత్వ సబ్సిడీ రూ. 50,47,340 కాగా మిగిలినది రైతుల భాగస్వామ్యంగా ఉన్నదని వ్యవసాయ అధికారులు తెలిపారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ఏడుగురు రైతులకు రూ.68.60 లక్షల విలువైన డ్రోన్లనుఅందజేశారు.ఇందులో రూ.54.88లక్షలు ప్రభుత్వ సబ్సిడీ కాగా, రూ.13.72 లక్షలు

- తరువాయి 2లో..

# డెకాయిట్ ఆపరేషన్ కోసంప్రత్యేక ఎన్ఫోర్స్‌మెంట్ వ్యవస్థ అవసరం వుంది

మొదటిపేజి తరువాయి

నియమ నిబంధనలు అర్హతలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఏదైనా స్కానింగ్ సెంటర్‌కి అనుమతులు ఇచ్చే క్రమంలో నిర్దుష్టమైన కార్యకలాపాలు నిర్వహించేందుకు లోబడే ఉత్తర్వులు జారీ చేయడం, వాటిని సుస్పష్టం చేయాలని కలెక్టర్ తెలియజేశారు. డెకాయిట్ ఆపరేషన్ సమయంలో ఎటువంటి లోపాలు లేవని నివేదిక ఇవ్వడం సంతృప్తి చెందేలా లేదని పేర్కొన్నారు. ఆయా స్కానింగ్ సెంటర్స్‌లలో పని చేసే రేడియోలజిస్ట్ వివరాలు, ఎక్కడ పనిచేస్తున్నారు, ఇంకో స్కానింగ్ సెంటర్‌లో కూడా పని చేస్తున్నది వంటి విషయాలు కూడా పేర్కొనాలనీ కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. పిసి అండ్ పిఎన్‌డిటి యాక్ట్ 1994 మరియు 1996లో నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి ఆయా స్కానింగ్ కేంద్రాలు, ఆసుపత్రుల సేవలు పై డెకాయిట్ ఆపరేషన్ ఉండాలని, తనిఖీలు నిర్వహించి అందచేసిన నివేదికల విషయంలో ఎటువంటి లోపాలు లేకుండా సిఫార్సు చేయడం పై కలెక్టరు స్కానింగ్ సెంటర్ వారీగా అధికారులను ప్రశ్నించారు. సమావేశంలో సమీక్ష నిర్వహిస్తూ, కొత్తగా అనుమతులు కోసం సిఫార్సు చేసిన స్కానింగ్ సెంటర్ వివరాలు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసి, నివేదిక అందచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పిసి అండ్ పిఎన్డిటి యాక్ట్ పై "ఆడపిల్ల అయితేనేమి" అనే అంశంపై అవగాహన కల్పించడం జరిగింది. చట్ట ఆవశ్యకత, ముఖ్య ఉద్దేశ్యం, జన్యు పరీక్షల నిర్వహించే క్రమంలో ముఖ్య అంశాలు, పరీక్షల ఉద్దేశ్యం , నిర్వహించ తగిన పరీక్షలపై అవగాహన కల్పించడం జరిగింది. చట్ట ఉల్లంఘన చేస్తే విధించే శిక్షల వివరాలు తెలియచేశారు. సమాజంలో పౌరులు కూడా తమ వంతుగా బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డిఎంహెచ్ఓ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డిఐవో డా. పి.కోమల, గైనకాలజిస్ట్ హెడ్ డా. అక్కామాంబ, శిశు వైద్యుడు డాక్టర్ మోహన్ చంద్ర, పాథాలజీ డాక్టర్ వెంకట్ లక్ష్మి, పిసి అండ్ పిఎన్డిటి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ పిఎస్ఎల్ ప్రసన్న, డిప్యూటీ డీఎమ్ హెచ్‌వో డా. పి. సుధాకర్ బాబు, డాక్టర్ జె.సంధ్య, డివిజనల్ పిఆర్వో ఎం.లక్ష్మణాచార్యులు, ఇతర వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

మొదటిపేజి తరువాయి

దోమల బెడద తట్టుకునేలా చూడడంతో పాటుగా పశుగ్రాసం, దాణా లభ్యత, పశువుల మనుగడ పాల దిగుబడి అంశాలను దృష్టిలో ఉంచుకొని స్థానికంగా అనువైన మేలు జాతి ముర్రా జెర్సీ ఒంగోలు పశువుల సంఖ్యను పెంచుతూ పాడి పరిశ్రమ అభివృద్ధికి పాటుపడాలన్నారు. టోటల్ మిక్స్ రేషన్ (దాన) యూనిట్లు స్థానికంగా ఎస్ హెచ్ జి మహిళల ద్వారా నిర్వహిస్తూ ఆటుస్వయం సహాయక సంఘాల సుస్థిరాభి వృద్ధికి ఇటు పాడి పరిశ్రమ అభివృద్ధికి యోచన చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలకు చెందిన పశువులు స్థానికంగా మనుగడ సాగించే ఎంపిక చేసి వివిధ స్కీముల కింద మంజూరు చేస్తూ స్థానికంగా పశువుల పాల దిగుబడిని అంచనాలు వేస్తూ పాడి రైతులను అన్ని విధాల ప్రోత్సహించాలన్నారు. 75% రాయితీపై పశుగ్రాస విత్తనాలను అందిస్తూ నరేగా అనుసంధానంతో ఏటుగట్లు, కాలువ డ్రైనేజీగట్లు పశుగ్రాస సాగును చేపడుతూ ప్రయోగాత్మకంగా పాడి రైతులకు అండగా నిలవాలని అధికారులను ఆదేశించారు. ఆడ దూడలకు జన్మనిచ్చి పెంచే విధానాలను అమలు చేయాలన్నారు. బ్యాంకర్లు కూడా పాడి రైతులను ఆదుకునే దిశగా పాడి యూనిట్ల గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి ఎస్ మధుసూదన్, జిల్లా పశుసంవర్ధక అధికారి వెంకట్రావు, పశు వైద్యులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రంను పరిశీలించిన ఎంఈఓ వి.ఆర్.కె.చౌదరి



**పెద్దాపురం,మేజర్‌న్యూస్** : పెద్దాపురం పట్టణంలో స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో సమగ్ర శిక్షా ద్వారా నడపబడుతున్న భవిత కేంద్రం నందు మంగళవారంపెద్దాపురంమండల విద్యాశాఖాధి కారి–2 వి.ఆర్.కె.చౌదరి ఫిజియోథెరపి పరిశీలించారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఫిజియోథెరపి కేంద్రంలో ప్రతీ మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించ బడుతుందని భవిత పిల్లల తల్లితండ్రులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ తెలిపారు. మండలంలోని శారీరక వైకల్యం, మెదడు పక్షవాతం గల దివ్యాంగ పిల్లలకు ఈ భవిత కేంద్రంలో ప్రతీ మంగళవారం జరిగే ఫిజియోథెరపి సేవలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మశ్రీ, భవిత కేంద్రం సహిత ఉపాధ్యాయులు బి.దుర్గాప్రసాద్‌రెడ్డి, బి.ఆనందరావు, ఫిజియోథెరపిస్ట్ వి.అపర్ణ, భవిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యాసలపు సూర్యారావు వర్ధంతి గోడ పత్రిక ఆవిష్కరణ




**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** సిపిఎం నాయకులు, కార్మిక వర్గ పోరాట యోధుడు, అభ్యుదయ కవి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ యాసలపు సూర్యారావు వర్ధంతి సందర్భంగా జరిగే కార్యక్రమాల వివరాలతో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు నీలపాల సూరిబాబు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 22వ తేదిన 13వ వర్ధంతి నిర్వహించడం జరుగుతుందని, దీనికి ముందుగా 19వ తేదిన కవి సమ్మేళనం, కవితా సంకలనం ఆవిష్కరించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాదులు హాజరవుతారని, 20వ తేదిన రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని దీనికి ముఖ్య అతిథులుగా డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి బాబు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు హాజరవుతారని, 21వ తేదిన కళాకారుల శిక్షణ నిర్వహించడం జరుగుతుందని, 22వ తేదిన సాయంత్రం వర్ధంతి సభ వరహాలయ్యపేటలో జరుగుతుందని, ఈ కార్యక్రమాలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పాల్గొననున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ క్రాంతికుమార్, సిరపురపు శ్రీనివాస్, గడిగట్ల సత్తిబాబు, క్రాంతికుమార్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం సూర్య వార్తకు స్పందన



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని మెర్లపాలెం గ్రామంలో తుప్పు పట్టిన ఐరన్ కరెంటు పోల్ స్తంభంతో పొంచి ఉన్న ప్రమాదం అంటూ సూర్యలో వచ్చిన కథనానికి ట్రాన్స్కో అధికారులు స్పందించారు. మంగళవారం ఐరన్ కరెంట్ స్తంభాన్ని తొలగించి ఆ స్థానంలో సిమెంట్ పోల్‌ని ఏర్పాటు చేయడంతో ప్రమాదం తప్పిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జనసేన ఆధ్వర్యంలో కలెక్టర్‌కు రైతులు వినతిపత్రం



**అమలాపురం,మేజర్‌న్యూస్** : జనసేన పార్టీ నియోజకవర్గం సీనియర్ నాయకులు చిక్కం భీముడు ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన పలువురు రైతులు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ను కలిసి రైతులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యపై వినతిపత్రం మంగళవారం సమర్పించారు. రైతులు తెలిపిన మేరకు, మేజర్ డ్రెయిన్ ద్వారా సముద్రపు ఉప్పు నీరు ప్రవహిస్తూ పంటకాలువలు, చిన్న కాలువల్లోకి చేరి వారి పంట భూములు ఉప్పు నీటి ప్రభావానికి లోనవుతున్నాయన్నారు. దీనివల్ల రైతులు సంవత్సరానికి ఒకే ఒక్క పంటకే పరిమితం కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించాలని కోరుతూ, రైతులు క్రింది సూచనలు చేశారు రెండు మేజర్ డ్రెయిన్‌లు కలిసే ప్రదేశంలో ఆటోమేటిక్ రెగ్యులేటరీ సిస్టమ్‌తో పవర్ లిఫ్ట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. డ్రెయిన్‌లను పూడికతీసి మరమ్మతులు చేయాలిగట్లు బలపరచాలి, ఇసుక మేటలను తొలగించాలి, ఈ చర్యల ద్వారా ముంపు సమస్యను నివారించి, ఉప్పు నీటి ప్రభావం లేకుండా రైతులు రెండు పంటలు సాగు చేసుకునే అవకాశం కల్పించాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో మోటూరి రవి, నల్ల బాపండి,చిక్కం పెద్దబ్బులు, నల్ల సత్యనారాయణ, బందారు వెంకటేశ్వరావు, రవణం మధు, అదబాల సత్యనారాయణ, మంచం బాలకృష్ణ, ఆకేటి వెంకన్న, గొల్లకోటి వెంకటేష్, వెంకటకృష్ణ చిక్కం, బిక్కిన ఏసు, సలాది తాతారావు, తాళ్ల రవి, పెయ్యలదుర్గారావు, దున్నాల దుర్గ, మారిశెట్టి రమేష్,నాగులపల్లిపరశురాంతదితరులు పాల్గొన్నారు.

## మాతా, శిశు మరణాల నివారణకు కృషి చేయాలి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్** : మాతా, శిశు మరణాల నివారణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ లో మంగళవారం మధ్యాహ్నం మాతృ మరణాలు, శిశు మరణాలు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ... మాతా, శిశు మరణాలు సంభవించడం చాలా బాధాకరం అన్నారు. గర్భం దాల్చిన నాటి నుండి డెలివరీ అయ్యే వరకు తల్లి ఆరోగ్య పరిస్థితుల్లో తేడాలను ఎప్పటికప్పుడు గుర్తించి, తగు సూచనలు చేయడం, వైద్య పరమైన అంశాల గురించి అవగాహన కల్పించడం ముఖ్యం అన్నారు. గోకవరం పీహెచ్సీ పరిధిలో జరిగిన మాతృ మరణం, వేమగిరి పీహెచ్సీ పరిధిలో ఒక రోజు వయస్సు గల చిన్నారి మృతి, మార్కొండపాడు పీహెచ్సి పరిధిలో 39 రోజుల చిన్నారి మృతి చెందిన కేసులు విషయమై సంబంధిత పి హెచ్ సి సిబ్బంది, వైద్యుల సమక్షంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

# పండుగలా మంత్రి సుభాష్ జన్మదిన వేడుకలు

మొదటిపేజి తరువాయి

పూల గుచ్చాలు, ఫ్లెక్సీలు, హోర్డింగులు, బర్త్ కేకులు వంటివి తీసుకురావద్దని వాటికి వెచ్చించే డబ్బులు పేదలను ఆదుకునేందుకు ఉపయోగించాలని పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. మంత్రి సుభాష్‌కి శుభాకాంక్షలు తెలిపేందుకు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలు పెద్ద ఎత్తున బారులు తీరారు. మంత్రి సుభాష్ పుట్టినరోజుని పురస్కరించుకుని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం, ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ క్యాంపులను తొలుత రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభించి రక్తదాతలను ప్రోత్సహించారు. రక్తదానం చేసిన వారికి లక్ష రూపాయల ప్రమాద బీమా కవర్ అయ్యేలా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అలాగే ఉచిత నేత్ర వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పుట్టినరోజు వేడుకలు ఆద్యాంతం పండుగ వాతావరణాన్ని తలపించాయి.

## కేంద్ర మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసినఎస్టీ కమీషన్ ఛైర్మన్

మొదటిపేజి తరువాయి

అనంతరం రాష్ట్ర షెడ్యూల్ ట్రైబ్స్ కమిషన్ ఛైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డిను కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ సత్కరించారు. ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) ఉన్నారు.

## రైతులకు వెన్నుదన్నుగా కూటమి ప్రభుత్వం

మొదటిపేజి తరువాయి

రైతుల భాగస్వామ్యంగా ఉందని వ్యవసాయ అధికారులు తెలిపారు. పంపిణీ అనంతరం శాసనసభ్యులు సత్యానందరావు మాట్లాడుతూ వ్యవసాయరంగంలో నానాటికీ పెరుగుతున్న పెట్టుబడులను నియంత్రించి అధిక దిగుబడులను సాధించేందుకు వ్యవసాయ యాంత్రీకరణ ఎంతగానో దోహదం చేస్తోందన్నారు. సాగు విధానంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను అన్నదాతలు అందిపుచ్చుకోవాలని సూచించారు. అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి సంఘం ఉపాధ్యక్షులు కరటూరి నరసింహారావు, జడ్పిటిసి కుడుపూడి శ్రీనివాసరావు, ఆకుల రామకృష్ణ, పట్టాభి రామారావు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం తగదు




**– జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్**

**– తల్లికి వందనం పథకం ద్వారా**

**67.27 లక్షల మంది విద్యార్థులకు మేలు**

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో మొదటి దశలోనే తల్లికి వందనం పథకం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చిందన్నారు. గత పాలనలో ఈ పథకం కేవలం 42 లక్షల మందికి మాత్రమే పరిమితమైందని, ఇప్పుడున్న ప్రభుత్వ హస్తక్షేపంతో ప్రతి విద్యార్థికి మేలు జరుగుతున్నదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతిపక్ష వైకాపా నాయకులు బాధ్యతారహితంగా దుష్ప్రచారం చేస్తూ ప్రజల అవగాహనను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ప్రజలు ఇప్పటికే వారి అసత్య ప్రచారాన్ని తిరస్కరిస్తున్నారు," అన్నారు. జగన్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం అనే భావనలు లేకుండా, విధ్వంసం, అక్రమాలు, అన్యాయాలే కొనసాగించారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఏడాదిలోపే రోడ్ల నిర్మాణం, సంక్షేమ పథకాల అమలుతో అభివృద్ధి కార్యక్రమాలను బలోపేతం చేశారని తెలిపారు. అమరావతి విధ్వంసం, ప్రజా వేదిక కూల్చివేత వంటి చర్యలు అప్పటి ప్రభుత్వానికి ప్రజా వ్యతిరేకతను తెచ్చిపెట్టినాయని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఆడబిడ్డ నిధి, అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి పథకాలను వరుసగా ప్రవేశపెడుతున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రభాగంగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మరియు ఇతర కేంద్ర, రాష్ట్ర మంత్రులు సమన్వయంగా కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పెంకే శ్రీనివాస బాబా, చప్పిడి వెంకటేశ్వరరావు, ఉంగరాల బూరిబాబు, ఎండి జహీరుద్దీన్ జిలానీ తదితరులు పాల్గొన్నారు.

# యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ 11వ యోగాంధ్ర దినోత్సవం పురస్కరించుకుని బోటు క్లబ్ ఉద్యానవనంలో ఈ నెల 21న ఉదయం ఐదున్నర గంటలకు జరుగనున్న యోగా దినోత్సవం లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో జరిగిన యోగా కార్యక్రమం సన్నద్ధత కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దేశంలో ప్రజలంతా యోగాభ్యాసం చేసే దిశగా ప్రధాని మోడీ ప్రతిష్టాత్మకంగా యోగా దినోత్సవాన్ని తీసుకున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రెండు కోట్ల మందిని భాగస్వాములను చేయాలనేది లక్ష్యంగా పెట్టుకుంది అని అడబాల తెలిపారు. యోగా గురువులు జి.కృష్ణమోహన్ మాట్లాడుతూ మన పూర్వీకులు అందించిన గొప్ప వరం యోగా అని అన్నారు. యోగాసనాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడమే గాక నిద్రలేమి, మానసిక ఒత్తిడి, జీవనశైలి సంబంధిత వ్యాధులను కూడా నయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, కే.శ్రీరామరాజు, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా వెలుగులు నింపుతూన్న "తల్లికి వందనం"




**– కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి)**

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ నియోజకవర్గం కోకో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) మంగళవారం కటకంశెట్టి ప్రభాకర్ కార్యాలయం నందు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన ప్రధాన హామీ తల్లికి వందనం ను ప్రజలు నమ్మి కూటమి ప్రభుత్వానికి బ్రహ్మరథం పట్టారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయక తల్లికి వందనం పథకం అమలు చేయడం రాష్ట్రంలో పండుగ వాతావరణం కనిపిస్తుందని, వైఎస్ఆర్సిపి నాయకులు అంటే పార్టీ అధ్యక్షుడి నుంచి గ్రామస్థాయి నాయకులు వరకు ఈ పథకం విషయం చాలా విమర్శలు చేశారని, వాటి అన్నిటిని లెక్కచేయకుండా తనకు తెలిసిన విద్య మాటలతో కాదు చేతలతో చేసి చూపించిన మా నాయకుడు విజినరీ లీడర్ సంపద సృష్టికర్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు తానే సాటి, విద్యా సంవత్సరం మొదలైనరోజే ఈ పథకం అమలు చేయడంతో విద్యార్థులు తల్లిలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు, విమర్శించినవారే జేజేలు పలుకుతున్నారని, గత ప్రభుత్వం 42 లక్షల విద్యార్థులకు అమ్మఒడి ఇస్తే, కూటమి ప్రభుత్వం 67 లక్షల విద్యార్థులకు పదివేల కోట్లకు పైగా భారీ నిధులు విడుదల చేయడం, రాష్ట్ర చరిత్రలోనే కాదు, రాష్ట్రాల చరిత్రలోనే ఉండదని, జనవరి నెలలో అమలుపరిస్తే అప్పుడు ఆ మొత్తం కోడిపందాలకు, మద్యం సేవించుటకు ఉపయోగించేవారని, ఇప్పుడు విద్యార్థులు స్కూల్ ఫీజులు, పుస్తకాలు ఇతర అవసరాల కోసం ఉపయోగపడుతున్నాయని విద్యార్థులు తల్లిలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇంట్లో ఒకరు ఉంటే 13000 ఇద్దరు ఉంటే 26000 ముగ్గురు ఉంటే 39,000 నలుగురు ఉంటే 52,000 అలా ఒక్కొక్కరికి 13000 రూపాయలు చొప్పున జమవుతున్నాయని, ఈరోజు తల్లుల ఆనందంలో చిరునవ్వులు చిందిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో కాకర్లపల్లి చలపతిరావు, కంచిమర్తి లావణ్య, ఏటుకూరి నాగమణి, పడాల గురుమూర్తి, బచ్చల కామేశ్వరరావు, మార్కండేయులు, సవరపు సత్తిబాబు, చోడిశెట్టి కృష్ణ, గుబ్బల భాస్కరరావు, గుడాల లోవరాజు, పొదరుపు ఉమా, మందారపు చిట్టిబాబు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లతో మేలు



**కాకినాడ,మేజర్ న్యూస్ :** వివిధ కోర్టు వివాదాల పరిష్కారంలో లోక్ అదాలత్‌లు కీలక పాత్ర పోషిస్తూ సామాన్యులకు ఎంతో మేలు చేస్తుందని న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కక్షిదారులు వివాదాలతో మరింతగా సమస్యను జటిలం చేసుకోకుండా మధ్య మార్గంగా లోక్ అదాలత్ లను ఆశ్రయించాలన్నారు. దీనివల్ల శ్రమ, ఖర్చులు తగ్గుతాయని అన్నారు. లోక్ అదాలత్ తీర్పే అంతిమ తీర్పు అని దీనిపై అప్పీలు ఉండదన్నారు. జూలై 5న జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగపరుచుకోవాలని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, శిరీష, జి.కృష్ణమోహన్, ఓం నమశ్శివాయ తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికుల నిర్మూలనకు ప్రత్యేక డ్రైవ్



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** బాలకార్మిక వ్యవస్థ చిన్నారుల ప్రతి హక్కుని హరించి వేస్తున్నందున ఈ నెల 30 వరకు వాణిజ్య సంస్థలను, షాపులను తనిఖీ నిమిత్తం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా బాలల సంక్షేమ అధికారి సిహెచ్. వెంకట్రావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పలక, బలపం పట్టాల్సిన చేతులు మోయలేని భారాన్ని మోస్తున్నాయి అని అన్నారు. ఇటుక బట్టీలు, కార్ఖానాలు, హెూటల్స్ తదితర వాణిజ్య షాపులలో బాలలను పనుల్లోకి పెట్టుకుని శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. పేదరికం, నిరక్షరాస్యత చిన్నారులను బడుల వైపు కాకుండా పనుల వైపు మళ్ళిస్తున్నారని ఇది ఎంత మాత్రం తగదన్నారు. బాలలకు విద్య, ఆరోగ్యం రాజ్యాంగం కల్పించిన హక్కులన్నారు. బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే బాల కార్మికుల నిర్మూలన చట్టం 1986 కింద శిక్షార్హులని వెంకటరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, డాక్టర్ శిరీష, రేలంగి బాపిరాజు, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సేవానిరతిని పెంపొందించుకోవాలి



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** మానవుని సేవలో తరిస్తే భగవంతుని మెప్పు లభిస్తుందని ప్రతి ఒక్కరు సేవా నిరతిని పెంపొందించుకోవాలని సీనియర్ సిటియన్స్ జిల్లా అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణరాజు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో విశ్రాంతి తాసిల్దార్ రేలంగి బాపిరాజు సౌజన్యంతో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వకాల సర్వావస్థలో పరులకు మేలు చేయాలన్న తలంపు ఉండాలన్నారు. గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ పేదల దీవెనలే భగవంతుడు ఆశీస్సులుగా ప్రతి ఒక్కరూ దాన గుణాన్ని అలవరచుకోవాలని అన్నారు. ఆ దిశగా విశ్రాంతి తాసిల్దార్ రేలంగి బాపిరాజు తన పింఛను మొత్తం నుండి కొంత శాతాన్ని సేవా కార్యక్రమాలకు వెచ్చించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, డాక్టర్ శిరీష, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అర్జీ అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కారం చూపాలి




**కాకినాడ, మేజర్ న్యూస్** : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీ అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కారం చూపాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్) లో వచ్చిన దరఖాస్తులు పరిష్కారం పై శాఖల వారీగా జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కోర్టు హాల్లో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 31, 641 దరఖాస్తులు రాగా అందులో 28,993 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని, ఇంకా 1648 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని ఆయన అన్నారు. వీటిని కూడా సత్వరమే దరఖాస్తుదారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని ఆయన సూచించారు. పిజిఆర్ఎస్ దరఖాస్తులు పరిష్కరించడంలో రెండు రకాల లోపాలను గుర్తించడం జరిగిందని ఒకటి ప్రొసీజర్ లోపం, రెండు బిహేవియర్ లోపం, ప్రొసీజర్ లోపం అంటే లబ్ధిదారులు దరఖాస్తు చేసిన దగ్గర నుండి లబ్ధిదారునికి సమాచారం చేరవేయడం, అతనితో ఫోటో తీసుకోవడం, సమస్య గురించి సమీక్షించడం, అతనికి తెలియజేయడం , ఆన్లైన్లో అప్లోడ్ చేయడం, ఫోటో అప్లోడ్ చేయడం తదితర విషయాలను ప్రొసీజర్ లోపాలు గా గుర్తించడం జరిగిందని , లబ్ధిదారులతో మాట్లాడే విధానం సమస్యలను పరిష్కారానికి దరఖాస్తుదారులతో ప్రవర్తించే విధానాన్ని బిహేవియర్ లాప్సిస్ గా గుర్తించడం జరిగిందని వీటిని అధికారులు గుర్తించి పి జి ఆర్ ఎస్ దరఖాస్తుదారులతో సంతృప్తి చెందే విధంగా దరఖాస్తులు పరిష్కరించాలని ఆయన సూచించారు. వచ్చే రెండు రోజులలో జిల్లా అధికారులు తమ కార్యాలయాల్లో సమావేశాలు నిర్వహించి సిబ్బందికి పిజిఆర్ఎస్ దరఖాస్తులు పరిష్కారంలో తీసుకోవలసిన పద్ధతులపై వివరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పరిష్కారం అయిన పిజిఆర్ఎస్ దరఖాస్తులను జిల్లా స్థాయిలో ప్రీ ఆడిట్ చేయడం జరుగుతుందని ఇక్కడ గుర్తించిన లాభాలను సంబంధిత శాఖ అధికారులకు తెలియజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వాటిని మరల రాష్ట్ర స్థాయిలో ఆడిట్ చేసి లోపాలను గుర్తించి సంబంధిత అధికారులకు మెమోలు జారీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎక్కువ మొత్తంలో లోపాలు గుర్తించిన శాఖలు జాగ్రత్త వహించాలని వీటిపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. రీఓపెన్ అయ్యే దరఖాస్తుల పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు, పిజిఆర్ఎస్ జిల్లా నోడల్ అధికారి, డి.ఎల్.డి.ఓ వాసుదేవరావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో 'ప్రపంచ ఎడారికరణ మరియు కరువు నివారణ దినోత్సవం'

**కాకినాడ, మేజర్ న్యూస్** : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల వద్ద ఉన్న స్థలంలో కాకినాడ ఐడిఎ మరియు ఆదిత్య కళాశాల ఎన్.ఎస్.ఎస్. శాఖల ఆధ్వర్యాన పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా. అడ్డాల మాట్లాడుతూ ఎడారీకరణ మరియు కరువును ఎదుర్కొనే ప్రపంచ దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 17న జరుపుకుంటారని అన్నారు. ఈ రోజుని ఎడారీకరణ మరియు కరువుకు సంబంధించిన సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించి, పచ్చదనం పెంపుదల పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఆదిత్య కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ నాయుడు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన భూమి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలకు ఆధారం అని, ప్రపంచ జీడిపిలో సగానికి పైగా ప్రకృతిపై ఆధారపడి ఉంటుందని అయినప్పటికీ మనం ఈ సహజ మూలధనాన్ని క్షీణింపజేస్తున్నామని, ప్రతి నిమిషం, భూమి క్షీణత కారణంగా వేల ఎకరాల భూమిని కోల్పోతున్నామని ఆందోళన వ్యక్తం చేసారు. దీని వలన జీవవైవిధ్య నష్టం, కరువు ప్రమాదం పెరగడం మరియు సమాజాలు స్థానభ్రంశం చెందుతాయని అన్నారు. దీని ప్రభావాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్నాయి – ఆహార ధరలు పెరగడం నుండి అస్థిరత మరియు వలసల వరకు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య కళాశాల ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ తేజేశ్వరరావు, కాకినాడ ఐడిఎ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

అమలాపురం,మేజర్‌న్యూస్ : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు నూతన జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా నియమింపబడిన సిహెచ్ శ్రీనివాస్ పదవి బాధ్యతలను బదిలీపై వెళ్లిన కె.లక్ష్మీనారాయణ నుండి మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు స్వీకరించారు. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సంబంధాల వ్యాప్తి కొరకు బహుళ మీడియా వ్యవస్థల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రచార మాధ్యమాల ద్వారా సమర్థవంతమైన ప్రచారం చేస్తూ ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరించడంలో ముఖ్య భూమిక పోషించాలన్నారు. ప్రభుత్వ విధానాలు, ప్రణాళికలు మరియు సంక్షేమం, అభివృద్ధి కోసం ఉద్దేశించిన కార్యక్రమాలపై అన్ని వర్గాల ప్రజలలో అవగాహన కల్పిస్తూ చిట్టచివరి లబ్ధిదారుల వరకు సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం గావించాలన్నారు. ప్రాథమికంగా ప్రభుత్వ విధానాలు కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేయడంపై ఒక వైపు ప్రచారం చేస్తూ, మరోవైపు ప్రభుత్వం తన విధానాలు మరియు కార్యక్రమాలపై ప్రజల స్పందన గురించి ప్రభుత్వానికి తెలియజేయాల్సిన బాధ్యత సమాచార పౌర సంబంధాల శాఖ అధికా రులపై ఉందన్నారు. ఈ పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన డిఐపిఆర్ఓ కె.లక్ష్మీ నారాయణ, డివిజనల్ పిఆర్వో వి.వి.రామిరెడ్డి, సిబ్బంది నాగరాజు, నరసింహారావు, పి.విఘ్నేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## 20 లక్షల పంచాయతీ నిధులతో అవంతి, మారుతి నగర్ కు కులాయి పైపులైను

– సర్పంచ్ బెజవాడ



**కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్** : సుమారు 20 లక్షల తిమ్మాపురం గ్రామపంచాయతీ నిధులతో మారుతి,అవంతి నగర్, సాయి సురేష్ నగర్ లలో త్రాగునీటి ఇబ్బంది లేకుండా ఇంటింటికి కులాయిలో భాగంగా పైపులైన్లను సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బెజవాడ మాట్లాడుతూ అవంతి మారుతి ఈ కాలనీవాసులకు త్రాగునీటికి ఇబ్బంది లేకుండా వేసవిలో సమస్య రాకుండా త్రాగునీటి అందించాలని ఉద్దేశంతో పదిహేనవ ఆర్థిక సంఘం ఫైనాన్స్ పంచాయతీ నిధుల నుండి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## సదుపాయాల కల్పనకు అవసరమైన

# చర్యలు చేపట్టాలి



**కాకినాడ, మేజర్ న్యూస్** : జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్తు సదుపాయాలు సక్రమంగా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. పాఠశాల విద్యాశాఖ, జిల్లా పరిషత్, డ్వామా, పంచాయతీ, పాడా శాఖల అధికారులతో కలిసి పాఠశాలల్లో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ, తాగు నీరు, కాంపౌండ్ వాల్ నిర్మాణం, న్యూట్రిన్ గార్డెన్ల పెంపకం, ఫెన్సింగ్ ఏర్పాటు, క్రీడామైదానాలు నిర్వాహణ, యోగాంధ్రా తదితర అంశాలపై అన్ని మండలాల ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అన్ని తరగతి గదులలో విద్యుత్తు సదుపాయం అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల్లో తాగునీరుకు ఉపయోగించే ట్యాంకులను శుభ్రం చేయించి, సురక్షితమైన తాగునీరు అందించాలని ఆయన తెలిపారు. మరుగుదొడ్లలో సక్రమంగా నీరు అందుబాటులో ఉండేలా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణంలో న్యూట్రిన్ గార్డెన్ పెంపకానికి విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. న్యూట్రీన్ గార్డెన్‌కు రక్షణ కల్పించే విధంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేయించాలన్నారు. అన్నిచోట్ల కాంపౌండ్ వాల్ ఉండేలా చూడాలన్నారు. ఆయా పాఠశాలలో అదనపు తరగతి గదులు నిర్మాణ పనులు, మరమ్మతుల నిమిత్తం పాఠశాల గదులలో వేసిన మెటీరియల్స్ ను వెంటనే తొలగించి శుభ్రం చేయించాలని, పాఠశాల క్రీడా మైదానాలను విద్యార్థులు వినియోగించుకునేందుకు అణువుగా శుభ్రం చేయించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.
సమావేశంలో డీఆర్వో జె.వెంకటరావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, పాడా పీడీ చైత్ర వర్షిణి, డీపీవో వి.రవికుమార్, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, అన్ని మండలాల ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు, ఏపీఎంలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన ఫిర్యాదులు పరిష్కరించాలి



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** గత మే నెల 31వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కాట్రేనికోన మండలం చెయ్యేరు పర్యటన సందర్భంగా స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు ద్వారా అందిన 11 ఫిర్యాదులు, ముఖ్యమంత్రి వేదిక ద్వారా స్వీకరించిన 21 ఫిర్యాదులు పరిష్కారంపై సంబంధిత శాఖ అధికారులు తమ పరిధిలోని రాష్ట్రస్థాయి అధికారులకు నివేదించి పరిపాలన ఆమోదం నిధులు కోరుతూ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా మహేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు అధికారులతో ముఖ్యమంత్రి హామీలపై సమీక్షించారు. చెయేరు కమ్యూనిటీ ప్రొటెక్టెడ్ వాటర్ స్కీం కు సంబంధించి, అంతర్గత సీసీ డ్రైన్స్‌కు సంబంధించి ప్రతిపాదనలు, రహదారులు భవనాలు శాఖ సంబంధించి గుత్తెనదీవి, జి.మూలపాలెం వంతెన రోడ్లు నిర్మాణం, ముమ్మడివరం కాట్రేనికోన రోడ్డు నిర్మాణం, మురమళ్ళ ఎదురులంక రోడ్డు, వరద కరకట్ట బలోపేతం, బీసీ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం, రామాలయం పేట వరద కట్ట బలోపేతం అభివృద్ధి పనుల ను స్థానిక శాసనసభ్యులు ప్రతిపాదించారన్నారు. వీటి ప్రతిపాదనలపై తీసుకొన చర్యలను విడివిడిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీటిపై మరొకసారి ఉన్నత స్థాయి అధికారులతో సంప్రదించి నిధులు మంజూరు కోరి త్వరితగతిన పనుల చేపడుతూ పూర్తి చేయాలని ఆదేశించారు. సాయి లక్ష్మీ చంద్ర దివ్యాంగురాలు ఉద్యోగం ఇల్లు ఇప్పించాలని యలమాటి పట్టాభి రామారావు తదితరులు ఎంటియు 3636 ధాన్యం కొనుగోలు సమస్యలపై ఫిర్యాదు అందించారు. మట్ట మహాలక్ష్మి భూ ఆక్రమణలు తొలగించి ముంపును నివారించాలని కోరారు. నల్లమిల్లి వీర్రెడ్డి పెండింగ్ బిల్లులు ఇప్పించాలని, రెడ్డి సుబ్రహ్మణ్యం ఆర్డీవో కార్యాలయ అద్దె బిల్లులు ఇప్పించాలని కోరారు. మొల్లేటి లక్ష్మి వితంతువు పింఛన్ మరియు ఇంటి రుణం మంజూరు చేయాలని, సత్య అనిత ఉద్యో గం ఇప్పించాలని ఉప్పల గుప్తం సత్యవతి కిరాణా షాపు ఏర్పాటుకు రుణం మంజూరు చేయాలని, గంటి మరియమ్మ కిరాణా షాప్ ఏర్పాటుకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణం మంజూరు చేయాలని, సవరపు రత్నం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణం ఇప్పించాలని దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీరి ఫిర్యాదులపై ఉన్నతాధికారులతో ప్రాధాన్యత క్రమంలో సమీక్షిస్తూ ఆ యొక్క యూనిట్లను మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి, సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో గంజాయి అక్రమ రవాణా నిందితులు



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం పెరవలి గ్రామ శివారు నయారా పెట్రోల్ బంక్ దగ్గరలో గల హిందూ స్మశానం వద్ద అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న కలిగి ఉన్న ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకున్నమని పెరవలి ఎస్ఐ వెంకటేశ్వర రావు తెలియజేశారు. గంజాయి అక్రమ రవాణా మరియు కలిగి ఉండటం అనే నేరంపై పాలుమూరి సాగర్, కర్సినపు ప్రవీణ్ కుమార్, మహమ్మద్ సలీం, తగరపు వెంకట్, వర్ధనపు మణి అను ఐదుగురు వ్యక్తులను కొవ్వూరు టౌన్ సిఐ ఆధ్వర్యంలో పెరవలి పోలీస్ స్టేషన్ ఎస్సై వెంకటేశ్వరరావు తన సిబ్బందితో కలిసి అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు 3 కేజీల గంజాయిని మరియు 2 మోటార్ సైకిళ్లని సీజ్ చేసి సదరు ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం తణుకు కోర్టుకు పంపడమైనది.

# పర్మినెంట్ అయినా చేయండి...
# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయినా అమలు చేయండి




**- ఎన్నికల హామీల వాగ్దానాల్లో లేని ఆంక్షలు పథకాల అమల్లో ఎందుకు?**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అనుబంధ సంఘ కాకినాడ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కాకినాడలో స్థానిక కాకినాడ మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేయాలని నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ పాల్గొన్నారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు, కాకినాడ స్పెషల్ సానిటేషన్, టాయిలెట్ వర్కర్స్, బ్యాంక్స్, స్కూల్స్, పార్క్స్, కాలేజీలలో, ఎలక్ట్రిసిటీ, ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి, ఆర్టీసీ తదితర రంగాల ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు తక్షణమే అమలు చేయాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ అయినా చేయండి, ప్రభుత్వ సంక్షేమపథకాలు అయినా అమలు చేయండి, జీతాలైన పెంచండి అని అన్నారు. ఎన్నికల హామీల వాగ్దానాల్లో లేని ఆంక్షలు పథకాల అమల్లో ఎందుకు విధిస్తున్నారని, లబ్ధిదారుల సంఖ్య తగ్గించేందుకు ఇది కుట్రలో భాగమని ఆయన అన్నారు. స్మార్ట్ మీటర్లు బిగింపు కారణంగానే అందరికీ 300 యూనిట్లు విద్యుత్ బిల్లు పెరుగుతుందని, గ్రామీణ ఉపాధి హామీ కూలీలకి, వ్యవసాయ కూలీలకు, తాపీ కూలీలకు, తదితర రంగాల కార్మికులందరికీ నెలసరి ఆదాయం 12 వేలకు మించి ఉంటుందని దీనిని కుంటి సాకగా చూపించి పథకాలు ఎగ్గొట్టడానికి నెలసరి ఆదాయం వంకలు చూపించడం సరికాదని అని అన్నారు. ఎన్నికల హామీలో భాగంగా కుటుంబంలో ఉన్న తల్లుల చదువుకునే పిల్లలందరికీ తల్లికి వందన పథకం అమలు చేయాలని ఆంక్షలు ఎత్తివేయాలని ఆయన అన్నారు.

ధర్నా అనంతరం అడిషనల్ కమిషనర్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొబ్బిలి సత్యనారాయణ, బంగారు రాజేష్, బొబ్బిలి ఈశ్వరరావు, నిమ్మకాయ ఈశ్వరరావు, కటారి సత్యనారాయణ, మణికంఠ, నక్క లక్ష్మణ్, సత్యనారాయణ, నక్క అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్లో విజేతగా నిలిచిన అనపర్తి జట్టు



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** అనపర్తి గ్రామంలో బాయ్స్ హైస్కూల్లో గత కొద్దిరోజులుగా శ్రీ నల్లమిల్లి మూలారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమై అనేక జట్ల మధ్య పోటీ హోరాహోరీగా సాగి ఫైనల్ కి అనపర్తి గణేష్ 11, కొమరిపాలెం వెంకీ వారియర్స్ జట్లు చేరుకున్నాయి. ఫైనల్ మ్యాచ్ మంగళవారం ఇరుజట్ల మధ్య నువ్వా నేనా అన్నట్లుగా హోరాహోరీగా సాగింది. ఫైనల్ మ్యాచ్ తిలకించేందుకు క్రికెట్ అభిమానులు, ప్రజలు భారీ స్థాయిలో గ్రౌండ్లోకి చేరుకోవడంతో ఆ ప్రాంతమంతా జన సంద్రాన్ని తలపించింది. హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్ అనపర్తి గణేష్ 11 జట్టు విజయం సాధించింది. విజేతగా నిలిచిన అనపర్తి జట్టు, రన్నర్‌గా నిలిచిన కొమరిపాలెం జట్లకు అనపర్తి మండల టిడిపి అధ్యక్షులు దత్తుడు శ్రీను అభినందనలు తెలియజేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ స్పాన్సర్ అనపర్తి మండల అధ్యక్షులు దత్తుడు శ్రీను చేతులు మీదుగా మెమొంటో అనపర్తి టీం కెప్టెన్ ఎం. సాయి కీ అందచేశారు. ఈ సందర్భంగా దత్తుడు శ్రీను మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడల వల్ల శరీర దృఢత్వం పెరుగుతుందని, ఆరోగ్య జీవితానికి క్రీడలు ఎంతగానో దోహత పడతాయని అన్నారు. గెలుపు, ఓటమి సహజమని, క్రీడల్లో పాల్గొనడం ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో శివరామరెడ్డి, జాన్, శివరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అబ్బాస్, గణేష్, వసంత్, రాజేష్, రవి,శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవిజ్ఞాన సదస్సు



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** మంగళవారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ స్థానిక సీతంపేటలో ఉన్న శ్రీ పంతం సత్యనారాయణ ఎలిమెంటరీ స్కూల్ నందు మంచి, చెడు స్పర్శల గురించి మరియు 'నల్సా వారి (పిల్లలకు స్నేహపూర్వక చట్టపరమైన సేవలు) పథకం-2024' పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్రీలక్ష్మి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు చదువుపై ఆసక్తి కలిగి ఉండాలని, నిరంతరం వివిధ విషయాలపై పరిజ్ఞానం పెంచుకోవాలని అన్నారు. పిల్లల అమాయకత్వాన్ని అవకాశంగా తీసుకుని కొంతమంది వారిపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని, మోసపూరితంగా వారినిఅక్రమ కార్యకలాపాలకు వాడుకుంటున్నారని తెలిపారు. కాబట్టి పిల్లలు చాలా జాగ్రత్తగా ఉండాలని వివరించారు. ఎవ్వరూ పిల్లల పట్ల హద్దులు దాటి ప్రవర్తించరాదని అన్నారు. వారికి మంచి, చెడు స్పర్శల గురించి వివరించారు. "బాల్య వివాహ నిషేధ చట్టం, 2006", "బాల కార్మిక నిర్మూలన చట్టం, 1986" మొదలగు చట్టాలపై అవగాహన కల్పించారు. 'నల్సా వారి (పిల్లలకు స్నేహపూర్వక చట్టపరమైన సేవలు) పథకం-2024' ద్వారా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పిల్లలకు అందిస్తున్న న్యాయ సేవల గురించి తెలిపారు. పిల్లలకు ఎలాంటి న్యాయ సమస్యలు ఎదురైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని అన్నారు. ఈ సందర్భంగా అక్కడి పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజనంను పరిశీలించారు.

# 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలి



అమలాపురం, మేజర్ న్యూస్ : ఈ నెల 21వ తేదీ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని గవర్న మెంట్ యోగ ప్రోటోకాల్ ప్రకారం విజయవంతంగా నిర్వహించాలని తాహసిల్దార్లు ఎంపీడీవోలు ఎంఈఓ లను జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి మండల స్థాయి వరకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి యోగాంధ్ర నిర్వహణ తల్లికి వందనం, కార్యక్రమాలపై మండల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పాఠశాలలు కళాశాలలు కమ్యూనిటీ హాలు స్టేడియంలు, బహిరంగ ప్రదేశాలలో సుమారుగా 4500 వేదికలను గుర్తించి ఎనిమిది లక్షల మందితో ఈ నెల 21వ తేదీ శనివా రం కామన్ యోగ ప్రోటో కాల్ 45 నిమిషాల పాటు నిర్వహించాలని ఆదేశించారు. దీనికి ముందుగా వేదికలు గుర్తింపు విద్యార్థులు తదితర జనాభా నమోదు ప్రక్రియను వెంటనే పూర్తి చేసి 18, 19, 20 తేదీ లలో శిక్షణ ట్రైల్ రన్ యోగ కార్యక్రమాలు నిర్వహించి ఈనెల 21వ తేదీ దిగ్విజయంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ ప్రక్రియలో తాసిల్దార్లు ఎంపీడీవోలు ఎంఈఓ లు కీలక భూమికి పోషించి వేడుకలు జనాభా సమీకరణపై ప్రత్యేక దృష్టి సారించి విజయవంతానికి పాటుపడాలన్నారు. 1 నుండి 12 తరగతి నమోదు యోగాంధ్ర యాప్‌లో నమోదు చేయాలని అందరూ శిక్షణ కార్యక్రమాలలో పాల్గొనేలా చొరవ తీసుకోవాలని, మూడు రోజులు శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి విద్యాశాఖ ప్రశంసా పత్రాన్ని అందిస్తుందని తెలిపారు. మూడు రోజులు యోగా శిక్షణ కార్యక్రమాలను 21వ తేదీ యోగ కార్యక్రమం యొక్క ఫోటోను చిత్రీకరించి యాప్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. తల్లికి వందనం కార్యక్రమానికి సంబంధించి ఈ–కేవైసీ పెండింగ్ సమస్యలు 2,453 వరకు ఉన్నాయని అదేవిధంగా తల్లులు చనిపోయినవారి సంఖ్య 260 వరకు ఉందని, చిన్నారుల చనిపోయిన సంఖ్య జిల్లాలో 24 వరకు ఉన్నదని, ఎన్పీసీఐ మ్యాపింగు, పెండింగ్ అంశాలపై క్షేత్రస్థాయిలో నిజ నిర్ధారణ చేసుకొని అప్లోడ్ చేస్తూ అర్హులకు న్యాయం చేకూర్చాలని ఆయన ఆదేశించారు. 9 అంచెల విద్యావ్యవస్థల ఏర్పాటుపై సమీక్షిస్తూ పాఠశాలలకు దూరంగా ఉన్న సుమారు 800 మంది విద్యార్థులు ట్రావెలింగ్ అలవెన్సులు పొందే వెసులుబాటు ఉందన్నారు. సచివాలయ సిబ్బంది బదిలీల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బడద నాంపల్లిలో సంక్షేమ, మౌలిక వసతులపై అవగాహన సదస్సు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్** : మండలంలోని బడద నాంపల్లి గ్రామంలో పివిటిజిలకు గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గొల్లపూడి లక్ష్మీ దుర్గ అధ్యక్షతన ఎంపీడీవో యాదగిరిశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో పీఎం డిఎంజేజీయుఏ ప్రోగ్రాంలో భాగంగాకేంద్ర ప్రభుత్వం పివిటిజిలకు కల్పిస్తున్న సంక్షేమ, మౌలిక వసతులపై అవగాహన కల్పించారు. ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ లక్ష్యంగా గ్రామాలను తీర్చి దిద్దడం జరుగుతుందని ఎంపీ డి ఓఅన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి పెద్దిరాజు, అధికారులు, పివిటిజి కమిటీ సభ్యులు, పివిటీజీలు ఉన్నారు.

# జిల్లాలో 4,900 పైచిలుకు యోగ కేంద్రాల ద్వారా శిక్షణ



**– జిల్లాలో 7 లక్షల 5 వేల మందిని యోగాంధ్రా సాధనలో భాగస్వామ్యం చేస్తున్నాం**

**– డిఆర్వో టి.సీతారామ మూర్తి**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : యోగా ఆంధ్రా సాధనలో "వన్ హెల్త్ – వన్ ఎర్త్ " అనే నినాదం తో మానవాళి ఆరోగ్యవంతమైన మార్గంలో, జీవన విధానంలో ముందుకు సాగటంలో యోగా సాధన వల్ల చేకూరే ప్రయోజనం పై అవగాహన కల్పించడం జరుగుతోందని జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామ మూర్తి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక గ్రాంట్ ట్రంక్ రహదారి, ఆర్ట్స్ కళాశాల సమీపంలో పంచాయతీ రాజ్, మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో యోగా ఆంధ్రా సాధన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 4,900 పైగా ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రదేశాల్లో 7,50,000 మంది యోగ సాధకులకు ప్రతి నిత్యం యోగా సాధనపై శిక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. జూన్ 21వ తేదీ శనివారం విశాఖపట్నంలో నిర్వహించు ప్రపంచ యోగా దినోత్సవం కి గౌరవనీయులు భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే కార్యక్రమంలోభాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ప్రజలు భాగస్వామ్యం చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా నుంచి ప్రతి పౌరుడు యోగ సాధనలో శిక్షణ పొంది ప్రభుత్వ లక్ష్యాలను సాధించేందుకు తమ వంతుగా సహకారం అందించాలని, ఈ వేడుకలను విజయవంతం చేయవలసినదిగా ఆయన కోరారు.జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు మాట్లాడుతూ, ప్రతినిత్యం యోగ సాధన వలన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి బిపి, షుగర్, థైరాయిడ్ వంటి రోగాలు శరీరానికి దరిచేరవన్నారు. బ్రహ్మకుమారి సిస్టర్స్ ద్వారా మానసిక స్థితిపై , అనుభవజ్ఞులైన యోగ సాధకులచే యోగా కార్యక్రమాలపై శిక్షణ పొందడం ఎంతో సంతోషమని ఆయన అన్నారు. జిల్లా యంత్రాంగం తరపున జిల్లా కలెక్టర్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతినిత్యం కార్యక్రమాలు ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. యోగా సాధన క్రమం 45 నిమిషాల నిడివి కలిగి ఉంది, ఇందులో 15 నిమిషాల యోగా భంగిమలు, 5 నిమిషాల నాడి శోధన ప్రాణాయామం, 20 నిమిషాల ధ్యానం (గైడెడ్ ధ్యానం లేదా సహజ సమాధి ధ్యానం), మళ్ళీ 5 నిమిషాల నాడి శోధన ప్రాణాయామం ఉన్నాయన్నారు. ఇదే క్రమ పద్ధతిలో ప్రతినిత్యం యోగ సాధన చేయవలసి ఉంటుందన్నారు. ఏదైనా ఒక మార్పును ఆచరణలోకి తీసుకుని రావడం లో కొంత సమయం పడుతుందన్నారు. యోగ తత్వశాస్త్రం ప్రకారం 40 రోజులు అంటే కొత్త అలవాటును పెంపొందించుకోవడానికి మరియు క్రియ యొక్క ప్రభావాలను నిజంగా అంతర్గతీకరించడానికి సమయం పడుతుందని ఆయన అన్నారు.

సాధన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, ఆయుష్ వైద్యులు డాక్టర్ కె.సీహెచ్. రమేష్, ఆయుష్ నోడల్ అధికారి పి.కేజియా, డా. అల్లూరి రామలింగయ్య ప్రభుత్వ హోమియో కళాశాల ప్రిన్సిపల్ డా. కె.వి.వి.ఎస్.సత్య కుమార్, సూపరింటెండెంట్ పీవీవీఎస్ ఎన్.చౌదరి, ఇతర శాఖల అధికారులు, వైద్యాధికారులు, బ్రహ్మ కుమారి సిస్టర్స్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆయుష్, వైద్య ఆరోగ్య, హోమియో వైద్యులు, విద్యార్థులు, యోగా సాధకులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర కార్యక్రమాల నిర్వహణ తీరుపై జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం



**అమలాపురం,మేజర్‌న్యూస్** : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా సుమారుగా 4,500 వేదిక లలో యోగాంధ్ర కార్యక్రమాలు ఈనెల 18, 19, 20 తేదీలలో యోగాసనాల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి జూన్ 21 తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సంపూర్ణంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి.విజయ రామరాజు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగాంధ్ర కార్యక్రమాల నిర్వహణ తీరుపై జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పండుగ వాతావరణంలో యోగా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేట్ పాఠశా లలు కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు, ఆట స్థలాలు, గ్రామ, వార్డు సచివాలయాలు, బహిరంగ ప్రదేశాలు, కమ్యూ నిటీ హాళ్లు, క్రీడా ప్రాంగణాలను ఇప్పటివరకు 4500 వరకు గుర్తించి, వీటిలో యోగా కార్యక్రమాలు నిర్వహణకు విద్యార్థిని విద్యార్థులు, వివిధ శాఖల సిబ్బంది ప్రజలను నమోదు చేస్తూ ఈ నెల 18, 19, 20 తేదీలలో యోగ అభ్యసన శిక్షణ కార్య క్రమాలను నిర్వహించా లన్నారు. యోగాభ్యాసన కార్యక్రమాలలో నమోదు చేసుకుని పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలు జారీ అవుతాయన్నారు. ఎన్రోల్మెంట్ ప్రక్రియను పూర్తి చేసి జిల్లావ్యాప్తంగా సుమారు రెండు లక్షల మంది పాల్గొనేలా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని తాసిల్దారులు, ఎంపీడీవోలు, మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.యోగాసనాలకుసంబంధించి ఫోటోలు చిత్రీకరించి యోగాంధ్రయాప్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. విద్యాసంస్థల ఉన్నతా ధికారులునమోదు ప్రక్రియలో సహకరించాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు జిల్లా నుండి బస్సుల ద్వారా విశాఖపట్నంకు జనాభాను తరలించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి, ఏవో కాశీ విశ్వేశ్వరరావు, డీఈవో షేక్ సలీం భాష, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.మమ్మీ తదితరులు పాల్గొన్నారు.

# పెరవలి ఐసిడిఎస్ కార్యాలయంలో అక్షరాభ్యాసాలు



**పెరవలి, మేజర్ న్యూస్** : పెరవలి ఐసిడిఎస్ కార్యాలయంలో పెరవలి సెక్టార్ ప్రాజెక్ట్ అధికారిని ఎం ఆశ రోహిణి ఆధ్వర్యంలో జూన్ 17వ తేదీ మంగళవారం అక్షరాభ్యాస కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా సిడిపిఓ ఆశ రోహిణి మాట్లాడుతూ విద్యకు పునాది అంగన్వాడి కేంద్రాలే అని పిల్లల్లో జరిగే అన్ని రకాల అభివృద్ధిలు అనగా శారీరక మానసిక సాంఘిక మరియు మేధావివృద్ధి అన్ని అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు లభిస్తాయని అన్నారు. తల్లితండ్రులందరూ తమ పిల్లలు అందర్నీ అంగన్వాడి బడిలో జాయిన్ చేయాలని ఐదు సంవత్సరాలు నిండేఅంతవరకు అంగన్వాడీలో ఉంచి ఐదు సంవత్సరాల నిండిన తర్వాతనే ప్రాథమిక పాఠశాలలో వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి, అంగన్వాడీలు,ఆయాలు, బిహెచ్ఎల్ పిల్లలు పాల్గొన్నారు.

# 'ఉత్కర్ష అభియాన్'పై గిరిజనులకు అవగాహన



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా 'ధర్తీ అభజన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్' ద్వారా గిరిజనులకు అవగాహన కల్పించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ఎపీఓ జనరల్ డి.ఎన్.వి.రమణ తెలిపారు. గంగవరం మండలం దొరమామిడి గ్రామంలో మంగళవారం డిఏ జుగా పథకం సమావేశంలో ఐటీడీఏ ఎపిఓ జనరల్ డి.ఎన్.వి.రమణ మాట్లాడుతూ ధర్తీ అభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ (డిఏ జూగా) పథకం అమలు చేయడానికి రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో 211 గ్రామాలు ముందుగా గుర్తించడం జరిగిందన్నారు. ఈవిధంగా గుర్తించిన గ్రామాలలో వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో కమిటీలు వేయడం జరిగిందని తెలిపారు. కమిటీలు గుర్తించిన గ్రామాలలో గిరిజన తెగలకు అవగాహన సదస్సులు ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈనెల 15వ తేదీ నుండి ఈనెల 30వ తేదీ వరకు డీఏ జూగా ద్వారా నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో అర్హులైన లబ్ధిదారులకు ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, పీఎం ఆవాస్ యోజన పథకంలో పక్కా గృహాలు, పాఠశాలల నిర్మాణాలు, ఏకలవ్య మోడల్ పాఠశాలల నిర్మాణాలు, వైద్య ఆరోగ్య సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి జన్మన్ పథకం కింద ఆర్థిక చేకూర్పు కల్పించాలని, అదేవిధంగా గ్యాస్ కనెక్షన్లు లేని లబ్ధిదారులను గుర్తించి పీఎం ఉజ్వల్ పథకంలో గ్యాస్ కనెక్షన్లు అందించాలన్నారు. ప్రతి కుటుంబానికి బ్యాంక్ అకౌంట్ ప్రారంభించాలన్నారు. డిఏ జూగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న గ్రామాలలో ఉన్న అంతరగత రహదారులు, విద్యుత్ సదుపాయాలు, త్రాగునీటి సౌకర్యాలు, పాఠశాలలు ఉన్నది లేనిది తెలుసుకొని మౌలిక సదుపాయాలు కల్పించి గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయాలని సూచించారు. నిరుద్యోగ గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ అందించాలన్నారు. అదేవిధంగా స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి దర్తి అభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ విజయవంతంగా నిర్వహించి, గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సబ్సిడితో రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ



**ఎటపాక, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని టిడిపి అరకు పార్లమెంటు కార్యదర్శి ముప్వ శ్రీనివాస్ పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా, రైతుల పక్షపాతిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు. ఎటపాక మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన విత్తన పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విత్తనాలు పంపిణీ చేసి మాట్లాడారు. ఖరీఫ్ సీజన్లో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వ సబ్సిడీతో అందిస్తోందని తెలిపారు. ఇది రైతు మేలు కోరే మంచి ప్రభుత్వమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జూన్ 21 నుంచి అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత కింద రూ.7000లు, కేంద్రం ఇచ్చే రూ.2000లు కలిపి మొత్తం రూ.9000లు నగదు జమ చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది ఎస్.రవితేజ, బి.స్వాతి, కె.శశికాంత్, పి.శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ మహిళలకు వెదురు ఉత్పత్తులతో ఉపాధి





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు వెదురు ఉత్పత్తులు ద్వారా ఉపాధి కల్పించడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి పేర్కొన్నారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి ఏజెన్సీ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారేడుమిల్లి సమీపంలో వెదురు ప్రాథమిక ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయుటకు రాష్ట్ర సెర్ఫ్ డైరెక్టర్ పద్మావతి, అడిషనల్ డైరెక్టర్ మహిత, చీఫ్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ నీజు ఇండస్ట్రీ ఫౌండేషన్ టీము పర్యటించడం జరిగిందని ఆయన తెలిపారు. వెదురు ప్రాథమిక ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం రూ.50 లక్షలు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వివిధ రకాలైన వెదురు ఉత్పత్తులు తయారు చేయుటకు మిషనరీ కొరకు రూ.35 లక్షలు, అదేవిధంగా ఆపరేషన్ కొరకు 15 లక్షల రూపాయలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఒక సంవత్సరంలో ఒక వెయ్యి 500 టన్నులు ప్రాసెస్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ వెదురు ఉత్పత్తులలో ఐదు కోట్ల రూపాయల టర్నోవర్ చేయడం లక్ష్యంగా పెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. విజయవాడ నుంచి వచ్చిన సెర్ఫ్ టీము రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలంను, డివిజనల్ ఫారెస్ట్ అధికారి రవీంద్ర ధామను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని ఆయన తెలిపారు. మారేడుమిల్లిలో వెదురు ప్రాదధిక ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయుటకు వారు సానుకూలంగా స్పందించారు.

వెదురు ప్రాదమిక ఉత్పత్తి కేంద్రం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశాలు మేరకు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిడి దేగలయ్య, డిపిఎంలు పరమేష్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల చెంతకు తప్పిపోయిన బాలిక



**కాకినాడ, మేజర్ న్యూస్ :** అలిగి ఇంటినుండి వెళ్లిపోయిన బాలికను కాకినాడ రూరల్ ఇంద్రపాలెం పోలీసులు జాడ కనుగొని తిరిగి తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. ఎస్సై వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం చీడిగ హైవే రోడ్డు పక్కన గల కొత్త కాలనీకి చెందిన చల్లా సంధ్య, సురేష్ దంపతుల కుమార్తె అయిన చల్లా సత్య పావని (10) ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న అమ్మాయి సోమవారం ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లిపోయినట్లు, ఆమె ఆచూకీ కోసం ఆమె తల్లి అదే రోజు రాత్రి 8:30 గంటలకు ఇచ్చిన పిర్యాదుపై ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎమ్.వీరబాబు కేసు నమోదుచేసి, ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి, బాలిక ఆచూకీ కోసం గాలించి, సీసీ టీవీ ఫుటేజ్ ఆదారంగా మరియు సోషల్ మీడియాలో బాలిక కోసం ఇచ్చిన సమాచారం ఆదారంగా, సదరు బాలికని రామచంద్రాపురం గ్రామంలో ఉన్నట్లుగా గుర్తించారు. ఇంట్లో తన తల్లి మందలించిన కారణంగా, బాలిక ఇంటి నుండి బయటికి వెళ్లిపోయినట్లు చెప్పినది. సదరు బాలికని ఆమె తల్లికి అప్పగించారు. నేర పరిశోధనలో సిసి కెమెరాల పాత్ర అతి ముఖ్యమైనదని, ప్రతి ఒక్కరూ వారి ఏరియాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# రికార్డుల తనిఖీ



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజాపరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణాదికారి వి.రాంగోపాల్ రికార్డులను తనిఖీ చేశారు. రికార్డుల తనిఖీలో భాగంగా నిధులు వినియోగము, అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరు పరిశీలించారు. ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకటరామన్ మండల పరిషత్ పరిపాలనాధికారి, వి.రామ స్వరూప్, సీనియర్ సహాయకులు పి.అనిల్ కుమార్, జూనియర్ సహాయకులు, ఆర్.ఎస్.ప్రత్యూష, మరియు టైపిస్టు పి.పురుషోత్తమరావు వున్నారు.

## ఆదిత్య యూనివర్సిటీలో 6ఏ నావెల్ ఎన్.సి.సి. సెలక్షన్ క్యాంపు విజయవంతం




**గండేపల్లి, మేజర్ న్యూస్ :** 08 జూన్ 2025 నుంచి 17 జూన్ 2025 వరకు జరిగిన సి.ఏ.టి.సి-6మరియు ఐ.డి.ఎస్.ఎస్.సి. టి.సి.ఎస్. క్యాంపు విజయవంతంగా ముగిసింది అని యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ అజయ్ యాదవ్ తెలిపారు. పది రోజులపాటు నిర్వహించిన ఈ క్యాంపు ఎంతో ఫలప్రదంగా విజయవంతంగా ముగిసింది అని సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ క్యాంపు విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ క్యాంపులో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుండి వచ్చిన 600 మంది ఎన్.సి.సి. క్యాడెట్స్ కి ఆదిత్య యూనివర్సిటీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చక్కటి అతిథ్యం ఇవ్వడం మరువలేనిది అని ఎన్.సి.సి. అధికారులు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్‌సీసీ క్యాడెట్స్‌ని ప్రోత్సహించేందుకు గాను, మరియు యాజమాన్యం అందించిన తోడ్పాటుకి గాను 6ఏ నావెల్ ఎన్.సి.సి. యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ అజయ్ యాదవ్, స్టాఫ్ గోవిందరావు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డా ఎం. శ్రీనివాసరెడ్డిని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసి అభినందనలు తెలియజేశారు.

# అధికారుల తప్పులు - రైతన్నలకు తిప్పలు

**- రీ సర్వేలో తప్పులు సవరించేదెప్పుడు?**

**- దరఖాస్తు పెట్టిన ఫలితం శూన్యం**



**అనపర్తి, మేజర్‌న్యూస్** : గత ప్రభుత్వం చేపట్టిన భూ సర్వేలో రెవెన్యూ అధికారులు తమకు ఇచ్చిన పనిని, వారికి ఇచ్చిన కొద్దిపాటి కాలంలో పూర్తి చేసేందుకు ఇష్ట రాజ్యంగా అనేక తప్పులు నమోదు చేసి,వారిపని పూర్తయి పోయిందని చేతులు దులుపుకున్నారు. అంతేకాకుండా కొన్ని గ్రామాల్లో సర్వేర్లు, రెవిన్యూ అధికారులు భూమి వద్దకు వెళ్లకుండా సాటిలైట్ ద్వారా భూ సర్వే నిర్వహించి, విస్తీర్ణములు హెచ్చు, తగ్గులు నమోదు చేసి రైతుల మధ్య కుంపటి పెట్టారు. అధికారులు చేసిన తప్పులకు రైతు సోదరులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రీ సర్వే లో సర్వే నెంబర్లు తప్పులు, ఖాతా నెంబర్ల తప్పులు, పేర్లు తప్పులు, విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు తదితర అనేక తప్పుదాలు జరిగాయి. ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రీ సర్వేలలో అనేక తప్పులు జరిగాయని, ఆ తప్పులను సవరిస్తామని ప్రకటించడంతో రైతన్నలు ఊపిరిపించుకున్నారు. కానీ గ్రామ సభలోనూ, సచివాలయాల్లోనూ, రెవిన్యూ అధికారులకి సదరు తప్పుల విషయమై రైతు సోదరులు ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్న ఫలితం శూన్యంగా ఉందని రైతన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సర్వేర్లు, విలేజ్ రెవెన్యూ అధికారులు, మండల రెవిన్యూ అధికారులు రీ సర్వేలో తప్పులకు మాకు సంబంధం లేదని, సవరించేందుకు ఉన్నతాధికారులు ఆదేశాలు ఇవ్వలేదని, జాయింట్ కలెక్టర్ లాగిన్ లో మార్పులు సాధ్యమవుతాయని కానీ ఆ మార్పులు చేసేందుకు మాకు అధికారం ఇవ్వలేదని తప్పించుకునే దోరణిలో వ్యవహరిస్తున్నారని రైతన్నలనుకుంటున్నారు. రైతుకు అండగా నిలవలసిన అధికారులు, రైతన్నను నిలువునా ముంచేస్తున్నారు. రీసర్వ్ వల్ల రెవెన్యూ వ్యవస్థలో మార్పు వస్తుందనుకుంటే, రెవిన్యూ వ్యవస్థ అనేక తప్పులతో ఊబిలో కూరుకుపోయిందని ప్రజలు అంటున్నారు. రీసర్వే లో జరిగిన తప్పుల వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న పథకాలు అందకపోవడంతో పథకాలకు అర్హులైన రైతన్నలు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. ఏమి చెయ్యాలో తెలియక, ఎవరికి దరఖాస్తు చేసుకోవాలో తెలియక, ఎవర్ని కలవాలో తెలియక దినస్థితిలో రైతన్న లో ఉన్నారా అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు, రైతన్నల పక్షాన నిలిచి, అధికారుల వల్ల రీ సర్వేలో జరిగిన తప్పులకు సవరించి అవకాశం కల్పించి రైతన్నలకు అండగా నిలవాలని రైతన్నలు కోరుకుంటున్నారు.



## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఏడీ శ్రీనివాస్

**కాకినాడ, మేజర్‌న్యూస్** : చిత్తూరు జిల్లా విభిన్న ప్రతిభవంతుల, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులుగా పని చేస్తూ సాధారణ బదిలీలో భాగంగా కాకినాడ జిల్లా ఏడీగా నియమితులైన ఏ.వై.శ్రీనివాసు మంగళవారం కాకినాడ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# పహాల్గాం ఉగ్ర దాడులను అన్ని దేశాలు ఖండించాయి

**- భట్నవిల్లి, పేరూరు మధ్య రైల్వే లైన్‌ల్యాండ్ ఎక్కువైజేషన్‌పై జాయింట్ కమిటీ**

**- పాత్రికేయల సమావేశంలో వెల్లడించిన ఎంపీ హరీష్ బాలయోగి**




**అమలాపురం, మేజర్ న్యూస్** : కాశ్మీర్‌లోని పహల్గాం ఉగ్ర దాడులను అన్ని దేశాలు ఖండించాయని అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి తెలిపారు. అమెరికా, పనామా, గయానా, బ్రెజిల్, కొలంబియా దేశాలకు అఖిల పక్ష ప్రతినిధుల బృందంలో సభ్యునిగా పర్యటన అనంతరం అమలాపురం తిరిగి వచ్చిన హరీష్ మంగళవారం సత్యనారాయణ గార్డెన్స్‌లో మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల పక్ష బృందాలు వెళ్లిన దేశాలన్నీ భారతదేశానికే మద్దతు తెలిపాయని చెప్పారు. పాకిస్థాన్ ఉగ్రవాద చర్యలు ఎండగట్టేందుకు విదేశీ బృందంలోని సభ్యుడైన ఎంపీ గంటి హరీష్ బాలయోగి బృందం ఆదివారం న్యూయార్క్ నగరం చేరుకున్నారని తెలిపారు. డాక్టర్ శశి థరూర్ నేతృత్వంలోని ఈ బృందం 11 సెప్టెంబరు 2001లో అల్ ఖైదా ఉగ్రవాద సంస్థ అమెరికా సంయుక్త రాష్ట్రాల ముఖ్యమైన ప్రభుత్వ, వాణిజ్య స్థానాలపై చేసిన దాడులలో ప్రాణాలు కోల్పోయినవారి స్మారక చిహ్నాన్ని మరియు మ్యూజియంను సందర్శించి స్మారక చిహ్నం వద్ద నివాళులుఅర్పించారన్నారు.న్యూయార్క్ పర్యటన ముగించుకుని గయానా దేశం చేరుకున్న విదేశీ అఖిల పక్ష బృందానికి ఆ దేశంలో నివసించే భారతీయులు ఘనంగా స్వాగతం పలికారన్నారు. హరీష్ బాలయోగి తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ భారత ఎంపీల ప్రతినిధి బృందం గయానా మాజీ అధ్యక్షుడు 2000-2012 మరియు ప్రస్తుత ఉపాధ్యక్షుడు భరత్ జగ్దియోతో అధ్యక్ష భవనంలో అద్భుతమైన సమావేశం జరిగినట్లు తెలిపారు.ఇటీవలి సంఘటనల నేపథ్యంలో భారతదేశం యొక్క ఆందోళనల పట్ల ఆయన బలమైన సానుభూతి వ్యక్తం చేశారన్నారు.పనామా దేశ అధ్యక్షుడు జోస్ రౌలి ములినో తో అఖిల పక్ష బృందం సమావేశమైనట్లు బృంద సభ్యులు హరీష్ తెలిపారు. ఈ సమావేశంలో ఇటీవల పాకిస్తాన్ ఉగ్రవాదులు కాశ్మీర్ లోని పహల్గాం లో జరిపిన మరణకాండ గూర్చి అలాగే ఆపరేషన్ సింధూర్ గూర్చి ములినో కు వివరించినట్లు చెప్పారు. ఉగ్రవాదంపై భారతదేశం తీసుకున్న స్పష్టమైన,నైతికమైన నిర్ణయానికి పనామా దేశ ప్రభుత్వం స్పందన ప్రశంసనీయమైనదని తెలిపారు.ఉగ్రవాదాన్ని ఖండిస్తూ దేశ,ప్రపంచ దేశాల భద్రత కోసం భారతదేశం తీసుకుంటున్న చర్యలకు అధ్యక్షుడు ములినో సంపూర్ణ మద్దతు ప్రకటించారని హరీష్ తెలిపారు.

ఉగ్రవాదంపై పోరులో అమెరికా సంయుక్త రాష్ట్రాల మద్దతు భారతదేశానికి ఉందని ఉగ్రవాదంపై పోరులో దేశ వాణిని వినిపించేందుకు అమెరికా ఉపాధ్యక్షుడు జేమ్స్ డేవిడ్ వాన్స్‌తో భేటీలో ఈ విషయాన్ని ప్రకటించినట్లు చెప్పారు. ఆపరేషన్ సింధూర్‌ను గూర్చి పూర్తిగా ప్రత్యక్షంగా వివరించడం జరిగిందన్నారు. ఎందుకు ఎదురు దాడి చేయాల్సి వచ్చిందో అక్కడి సెనేటర్స్‌కు కూడా తెలిపినట్లు చెప్పారు. అమెరికా దేశ మద్దతు పూర్తిగా భారత దేశానికి ఉంటుందని డేవిడ్ వాన్స్ స్పష్టంగా తెలిపారని హరీష్ తెలిపారు. అలాగే కొలంబియా దేశం వెళ్ళినప్పుడు ఆ దేశ ప్రతినిధులకు పాకిస్థాన్ ఉగ్రవాదులు దాడి చేసిన విధానాన్ని వివరించామని పహల్గాంలో 26 మందిని ఏ విధంగా పొట్టనపెట్టుకున్నారో వివరించామన్నారు. అనంతరం ఎదురు దాడి చేయాల్సిన పరిస్థితితులను తెలిపామన్నారు. కొలంబియా దేశ ప్రభుత్వం పాకిస్థాన్‌లో మరణించినవారికి సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలిపిన పోస్ట్‌ను ఉపసంహరించుకుందని కొలంబియా దేశం మనకు మద్దతు అని తెలియజేయడానికి ఇది ఒక ఉదాహరణ అని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు. భట్నవిల్లి, పేరూరు మధ్య రైల్వే లైన్ ల్యాండ్ ఎక్కువైజేషన్‌పై జాయింట్ కమిటీ వేసామని, త్వరలో ఒక నిర్ణయం వస్తుందని ఆయన అన్నారు.

## ఇజ్రాయిల్ దాడులను ఖండించండి

**- పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలపండి**

**- సిపిఎం ర్యాలీ**



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : పాలస్తీనాపై అమెరికా ప్రోద్భలంతో ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఖండించాలని డిమాండ్ చేస్తూ, పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలుపుతూ సిపిఎం పెద్దాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో పెద్దాపురం మెయిన్ రోడ్‌లో శాంతి ర్యాలీ నిర్వహించారు. పాలస్తీనా ప్రజలకు కనీసం మంచినీరుకూడాఅందకుండాఇజ్రాయిల్ చేస్తుందన్నారు. హాస్పటల్స్‌మీద, పాఠశాలల మీద, శరణార్థ శిభిరాల మీద దాడులు చేస్తూ పాలస్తీనా ప్రజానీకం మీద దాడులను చేస్తుందన్నారు. ఇజ్రాయిల్ పాలస్తీనా జాతిని అంతం చేయడానికి పూనుకుందన్నారు. పాలస్తీనా ప్రజలకు సహకారంగా ప్రపంచంలో ఉన్న కార్మిక వర్గం సంఘీభావంగా వాలంటీర్లుగా వెళ్తుంటే వారిని సముద్రంలో అడ్డుకొని అరెస్టుకు పూనుకోవడం ఇజ్రాయిల్ కృరత్వానికి పరాకాష్టగా నిలుస్తుందన్నారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నీలపాల సూరిబాబు, సిరిపురపు శ్రీనివాస్, కేదారి నాగు, దారపురెడ్డి సత్యనారాయణ, కృష్ణ, గడిగట్ల సత్తిబాబు, పెంటయ్య, అప్పన్న, రొంగల సుబ్బలక్ష్మీ, మహాపాతిన రాంబాబు, సిరిపురపు మరిడియ్య, కూనిరెడ్డి నరసింహమూర్తి, చల్లా విశ్వనాథం, కుంచే అచ్చారావు, అమృత, నమ్రత తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఎఫ్‌టి నిర్మాణానికి

# కేంద్రం నిధులు విడుదల

**- త్వరలోనే పనులు ప్రారంభం**

**- ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి**



**కాకినాడ,మేజర్‌న్యూస్** : యు.కొత్తపల్లి మండలం పొన్నాడ వద్ద నిర్మించనున్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి) క్యాంపస్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 25 కోట్లు నిధులు విడుదల చేసిందని, ఈ మేరకు మంగళవారం సంబంధిత శాఖకు నిధులు బదిలీ అయ్యాయని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్ల క్రితం కాకినాడకు ప్రతిష్టాత్మక ఐఐఎఫ్‌టి మంజూరు అవ్వగా, జేఎన్టీయూ తరగతులు నిర్వహిస్తున్నారని, గత ప్రభుత్వ హయాంలో క్యాంపస్ శాశ్వత నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50 శాతం నిధులు భరించేలా రూ 229.81 కోట్ల వ్యయంతో పొన్నాడ వద్ద 25 ఎకరాలు విస్తీర్ణంలో క్యాంపస్ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అయితే గత వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు విడుదల చేయకపోవడంతో పాటునిర్లక్ష్యంగా వ్యవహరించ డంతో క్యాంపస్ నిర్మాణం మధ్యలో ఆగిపోయిందన్నారు. ఈ దశలో గత ఏడాది నవంబర్‌లో క్యాంపస్ నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ను వ్యక్తిగతంగా కలిసి కలిసి ఒత్తిడి తేవడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధుల కోసం చొరవ తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను అభ్యర్థించడం జరిగిందన్నారు.

దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్రం క్యాంపస్ నిర్మాణం పూర్తి చేసేందుకు రూ.25 కోట్లు నిధులు విడుదల చేసిందని తెలిపారు. పెండింగ్ నిధులు విడుదల అవడంతో త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని, త్వరిత గతిన పనులు పూర్తి చేసి క్యాంపస్‌ను అందుబాటులో తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా నిధులు విడుదలకు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.